మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఆగస్టు, 2024 సంపుటి 14 , సంచిక 3

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



ASBL LOFT TS RERA: P02400006761

ASBL LOFT TS RERA: P02400006761



# EVERYDAY LIVING MADE EASY

ASBL LOFT

A NEIGHBOURHOOD EFFORTLESSLY CONNECTED WITH REST OF THE CITY

STARTING AT

₹1.86 Cr

## Nearby Hospitals

- CONTINENTAL HOSPITAL
- LANDMARK HOSPITAL
- HIMAGIRI HOSPITAL
- OMEGA MULTI-SPECIALITY HOSPITAL
- AND MANY MORE




20+ IT Parks

8+ International Schools

11+ Entertainment Zones

| 5 mins from | 10 mins from | 15 mins from | 30 mins from |
|---|---|---|---|
| ORR, ISB Road & Wipro Circle | Hitec City | Raidurg Metro Station | Airport |

📞 080 471 09111

https://asbl.in/loft

TS RERA: P02400006761

ASBL LOFT
TS RERA: P02400006761

మహా సిటీ
# నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
ఆగస్టు, 2024 సంపుటి 14 , సంచిక 3
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LOFT
TS RERA: P02400006761



# విజయవంతంగా సిఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన

# చేనేత కార్మికులను ఆదుకుంటా...చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికుల కష్టాలను తొలగించేందుకు వారికి ఆదాయం పెరిగేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేతన్నల జీవితాల్లో వెలుగులు వచ్చేవరకూ తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికుల కష్టాలు, మార్కెటింగ్‌లో ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. నేతన్నలకు ఏదీ ఇవ్వకుండా అన్నీ చేశానంటూ జగన్ రెడ్డి, చేనేత రంగంపై 226 కోట్లు అప్పు పెట్టి వెళ్లారని అన్నారు. ఆప్కోలో కొనుగోళ్లు ఆపేశారని, సొంత మగ్గానికి మాత్రమే నేతన్న నేస్తం ఇచ్చి లక్షలాది మందికి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తులే ఆస్తిపాస్తులుగా జీవిస్తున్న వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఐదేళ్లలో 1.50 లక్షల కోట్లు ఖర్చు చేయబోతోందన్నారు. బీసీల రక్షణ కోసం తమ ప్రభుత్వం చట్టం తీసుకురాబోతోందని, చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో పోరాటం చేస్తామని తెలిపారు. చేనేతలు అడిగిన దానికన్నా ఎక్కువే ఇవ్వాలని ఉన్నా.. ఖాళీ ఖజానా, పది లక్షల కోట్ల అప్పులు, ఏడాదికి 90 వేల కోట్ల వడ్డీలు తన ముందున్న పెద్ద సవాళ్లన్నారు. 16 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు. ఇసుక ఉచితంగా ఇచ్చి భవన నిర్మాణ కార్మికులకు పని కల్పించామని, మరోవైపు సామాన్యుడు ఇల్లు నిర్మించుకోవడానికి సులభతరం చేశామని చెప్పారు. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని, పేదోడికి అండగా తెలుగుదేశం పార్టీ, ఎన్డీయే ప్రభుత్వం ఉంటాయని భరోసా ఇచ్చారు.

టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా చేనేతలు ఉన్న ప్రాంతాల్లో పార్టీ పెట్టినప్పటి నుంచి మెజారిటీ వస్తూనే ఉంది. ఇంతలా ఆదరించిన మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుంటా. మీకు ఎంతచేసినా తక్కువే. ఇంట్లో మగ్గం కోసం ఆర్థిక చేయూత ఇస్తాం. ఆన్‌లైన్ వ్యాపారానికి సహకారం అందిస్తాం. ప్రధాని సూర్యఘర్ కింద 200 యూనిట్లు విద్యుత్ సొంతంగా వాడుకునేలా సోలార్ ఏర్పాటు చేయిస్తాం' అని ముఖ్యమంత్రి వరాలు కురిపించారు. ఏడాదికి 60-70 కోట్ల జీఎస్టీ భరించేందుకు మనసు రాని మాజీ ముఖ్యమంత్రి సర్వే రాళ్లపై ఫొటోలకు 700 కోట్లు, సొంత మీడియాకు 400 కోట్లు ఇచ్చుకున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పాల్గొన్నారు.

**భువనేశ్వరి కోసం ఉప్పాడ, ధర్మవరం చీరలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు తన సతీమణి కోసం షాపింగ్ చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్స్‌లో నారా భువనేశ్వరి కోసం చీరలు కొనుగోలు చేశారు. చేనేత స్టాళ్లను తిలకిస్తూ ముందుకెళ్లిన ముఖ్యమంత్రి రెండు స్టాల్స్ వెనక్కి వచ్చి 'ఈ చీరలు బాగున్నాయి.. ఎక్కడివి?' అని అడిగారు. ఉప్పాడ హ్యాండ్లూమ్ సొసైటీలో తయారైనవని అక్కడున్న నేత కార్మికుడు మల్లెల నాగేంద్రబాబు చెప్పారు. 'సరే ఆ చీర ఇవ్వు' అంటూ నెమలి రంగు పట్టు చీరను కొనుగోలు చేశారు. ఆ తర్వాత ధర్మవరం పట్టుచీరల స్టాల్‌కు వెళ్లి మరో చీర కొనుగోలు చేశారు. 'నా జీవితంలో ఎప్పుడూ చీరలు కొనలేదు. ఇప్పుడు మన చేనేత కళాకారులు తయారు చేసిన చీరలు చూడగానే ఆకట్టుకున్నాయి. అందుకే మా ఆవిడకు రెండు చీరలు కొనుగోలు చేశా. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు కొనాలి. నెలలో ఒక్క రోజైనా చేనేత వస్త్రాన్ని తప్పక ధరించాలి' అని ముఖ్యమంత్రి అన్నారు.

# ఏపీలో జాతీయ రహదారులకు నిధుల మంజూరుకు ఆమోదం



ఏపీలో కూటమి ప్రభుత్వానికి కేంద్రంలో ఎన్డీయే సర్కార్ ఇవాళ మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే ఈసారి కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు సాయం చేయనున్నట్లు ప్రకటించిన కేంద్రం అన్నట్లుగానే ఇవాళ ఓ కీలక నిర్ణయం వెలువరించింది. రాష్ట్రంలో జాతీయ రహదారుల పనుల కోసం ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.7226 కోట్ల మొత్తం ఇచ్చేందుకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు వెలువరించింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ద్వారా ఈ మొత్తం ఖర్చు చేస్తుంది. దేశవ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టే జాతీయ రహదారుల నిర్మాణ పనుల కోసం కేంద్ర ఉపరితల రవాణామంత్రిత్వ శాఖ ఇవాళ వార్షిక ప్రణాళిక విడుదల చేసింది. ఇందులో ప్రతీ రాష్ట్రంలోనూ జాతీయ రహదారి పనుల కోసం ఖర్చు చేసేందుకు ఆమోదం తెలిపిన నిధుల వివరాలను ప్రకటించింది. దీనిలో మహారాష్ట్ర, బీహార్, యూపీ తర్వాత ఏపీకే రూ.7226 కోట్ల భారీ మొత్తం ఖర్చు పెట్టేందుకు కేంద్రం అంగీకరించింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు వచ్చిన ప్రతిపాదనల మేరకు ఈ నిధుల విడుదలకు ఆమోద కేటగిరీ వన్ జాతీయ రహదారి ప్రాజెక్టుల కోసం ఈ నిధులు ఖర్చుపెట్టేందుకు మొత్తం 17 రాష్ట్రాలకు రూ.71112 కోట్ల కేటాయింపుకు కేంద్రం ఎంపిక చేసింది. ఇందులో మహారాష్ట్రకు అత్యధికంగా రూ.19023 కోట్ల నిధులు ఖరారు చేయగా.. ఆ తర్వాత బీహార్ కు రూ.10720 కోట్లు, యూపీకి రూ.7860 కోట్లు, ఏపీకి రూ.7226 కోట్లు కేటాయించారు. అలాగే కేటగిరీ 2 రాష్ట్రాల్లో తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలున్నాయి. ఇందులో తెలంగాణకు రూ.5650 కోట్ల నిధులు కేటాయించారు.




# ఆగస్ట్ 15వ తేదీ నుంచి అన్న క్యాంటీన్ల నిర్వహణ

ఏపీలో అన్న క్యాంటీన్ల ప్రారంభానికి సర్వం సిద్ధమవుతోంది. ఆగస్ట్ 15వ తేదీ నుంచి ఏపీలో వంద అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ప్రారంభించనుంది. అన్న క్యాంటీన్ల నిర్వహణపై కలెక్టర్లతో సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీ నిత్యాన్నదానం తరహాలోనే అన్న క్యాంటీన్లను నిర్వహించేలా ప్రణాళికలు రచించాలని చంద్రబాబు సూచించారు. నిత్యాన్నదానం కోసం టీటీడీ.. భక్తులు ఇచ్చిన విరాళాలతో రూ. వెయి కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తుందని.. ఈ తరహాలోనే దాతల నుంచి విరాళాలు సేకరించి అన్న క్యాంటీన్లను స్వయం సమృద్ధి సాధించి నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రచించాలని చంద్రబాబు సూచించారు.


RADHEY
GROUP
BUILT ON TRUST
Make Your
Big Move
WITH THE PIONEERS OF BACKYARD VILLAS &
KID-VENTURE HOMES IN HYDERABAD.
We are participating in the
Biggest property expo in the USA
www.GRUHPRAVESH.com
PRESENTS
INDIA PROPERTY EXPO
Santa Clara Sep 14 & 15
Frisco, TX Sep 21 & 22
New Jersey, NJ Sep 28 & 29
Come, Visit Us
NRI FRIENDLY INVESTMENT OPTIONS
EXCITING COMMUNITIES
IN THRIVING LOCATION
VELIMELA, KOLLUR
2, 3 & 3.5 BHK LUXURY APARTMENTS
With 1,50,000 Sq.Ft Stilt - Amenities
10 Acres
7 Towers
1419 Units
1325 to 2610 Sft
9100 76 76 76
Rera No: P01100006237
www.radheyconstructions.com/skye
RADHEY skye
RAAGA
4 & 5 BHK SIGNATURE VILLAS
With 50,000 Sft Luxurious Clubhouse
28 Acres
292 Villas
220-800 Sqyds
3756 to 6500 Sft
9100 52 52 52
Rera No: P01100006135
www.radheyconstructions.com/raaga
www.radheyconstructions.com

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Vourne:14 August: 2024 Issue:3



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44





**రెజ్లర్ అమన్ సెహ్రావత్‌కు కాంస్యం**

పారిస్ ఒలింపిక్స్ లో భారత దేశానికి మరో పతకం దక్కింది. భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ సంచలన ప్రదర్శనతో మెరిశాడు. ఫైనల్ చేరడంలో విఫలమైనప్పటికీ కాంస్య పతక పోరులో విజయం సాధించాడు. పురుషుల 57 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో ప్యూర్టోరికోకు చెందిన డేరియన్ క్రూజ్తో తలపడిన అమన్ 13-5 పాయింట్ల తేడాతో గెలిచాడు. దీంతో పారిస్ ఒలింపిక్స్లో భారత్ పతకాల సంఖ్య 6కి చేరగా.. ఒక రజతం, ఐదు కాంస్యాలు ఉన్నాయి.

**శ్రీజేశ్ కు అరుదైన అవకాశం**

ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమంలో పతాకధారిగా భారత యువ షూటర్ మను బాకర్ కు ఛాన్స్ వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా సీనియర్ హాకీ గోల్కీపర్ శ్రీజేశ్ కు కూడా ఈ అవకాశం దక్కింది. ఈ విషయాన్ని భారత ఒలింపిక్ సంఘం ప్రకటించింది. క్రీడాకారుల అభీష్టం మేరకు శ్రీజేశ్ను కూడా పతాకధారిగా ఎంపిక చేసినట్లు ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష వెల్లడించారు. శ్రీజేశ్ గత రెండు దశాబ్దాలకుపైగా భారత్ క్రీడలకు, హాకీకి అద్భుతమైన సేవలందించారన్నారు. జావెలిన్ త్రోలో రజతం సాధించిన నీరజ్ చోప్రాతో తాను మాట్లాడానని, ముగింపు వేడుకల్లో శ్రీజేశ్ పతాకధారిగా ఉండేందుకు అతడు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. తాజాగా భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించింది. అనంతరం సీనియర్ గోల్ కీపర్ శ్రీజేశ్ తన హాకీ కెరీర్‌కు వీడ్కోలు ప్రకటించాడు. ఈ నేపథ్యంలో అతడికి ఈ అరుదైన గౌరవం లభించడం విశేషం.

**కాంస్యం గెలిచిన హాకీ టీమ్**

పారిస్ ఒలింపిక్స్ హాకీ పోటీలో భారత్ కు కాంస్య పతకం లభించింది. స్పెయిన్ తో జరిగిన పోరు లో 2- 1 గోల్స్ తో మన జట్టు విజయం సాధించింది.. గత ఒలింపిక్స్ లోనూ కాంస్య గెలుచుకుంది. ఈ పతకం తో భారత్ సాధించిన మెడల్స్ సంఖ్య నాలుగుకి చేరాయి.. ఈ నాలుగు కాంస్య పతకాలు కావడం విశేషం. వాటిలో మూడు మెడల్స్ షూటర్ లు సాధించారు. స్పెయిన్ తో హోరాహోరీగా సాగిన పోరులో టీమిండియా 2-1తో కంచుమోత మోగించారు. తొలి అర్ధ భాగంలో స్పెయిన్ ఆటగాడు మార్క్ మిరల్లెస్ పెనాల్టీ కార్నర్ను గోల్ పోస్ట్లోకి పంపి ఇండియాను ఒత్తిడిలోకి నెట్టాడు. అయితే.. కాసేపట్లో తొలి అర్ధ భాగం ముగుస్తుందనగా కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్ను గోల్ గా మలిచాడు. అంతే.. 1-1తో స్కోర్ సమం అయింది. 1-0తో వెనకబడిన కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ వరుస గోల్స్ ప్రత్యర్థికి భారత జట్టు దడపుట్టించింది. ఆఖర్లో స్పెయిన్ రెండు గోల్ ప్రయత్నాలను అడ్డుకొని టీమిండియా చిరస్మరణీయ విజయంతో కాంస్యాన్ని ముద్దాడింది.

**నీరజ్ కు సిల్వర్ మెడల్**

గత ఒలింపిక్స్ లో బంగారు పతకాలు విజేత నీరజ్ కు ఈ ఒలింపిక్స్ లో సిల్వర్ మెడల్ లభించింది. జావిలిన్ త్రో విభాగం లో జరిగిన ఫైనల్స్ లో పాక్ కు చెందిన నదీం బంగారు పతకాన్ని ఎగరేకుపోయాడు. నీరజ్ రెండో స్థానానికి పరిమితమై రజతం గెలుచు కున్నాడు గోల్డ్ మెడల్ సాధించిన అర్షద్ నదీమ్ పురుషుల జావెలిన్ త్రోలో 92.97 మీటర్ల విసిరి కొత్త రికార్డు సృష్టించాడు. ఇదే అతడి బెస్ట్ త్రో. నీరజ్ గత మార్క్ ను దాటినా నదిమ్ దరిదాపులలోకి చేరుకోలేక పోయాడు. నీరజ్ 89. 45 మీటర్లు మాత్రమే విసిరి సెకండ్ ప్లేస్ కు పరిమితమయ్యాడు . దీంతో సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు. కాంస్య పతకం అండర్సన్ పీటర్స్ కు లభించింది.

నీరజ్ మొత్తం 6 త్రో లు చేస్తే అందులో నాలుగు ఫౌల్స్ చేయడంతో పసిడి కలకు దూరమయ్యాడు.

**హాకీ క్రీడాకారులకు బహుమానాలు**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ జట్టు కాంస్య పతకం కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో ప్లేయర్లకు హాకీ ఇండియా రివార్డు ప్రకటించింది. ఆటగాళ్లలో ఒక్కొక్కరికి రూ. 15 లక్షలు, సహాయక సిబ్బందికి రూ. 7.5 లక్షల చొప్పున నజరానా అందించనుంది. కాంస్య పతకం సాధించిన భారత జట్టుకు ఒడిశా ముఖ్యమంత్రి మాంఝీ, మాజీ సీఎం నవీన్ పట్నాయక్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఒడిశా సీఎం హాకీ ప్లేయర్లకు రివార్డు ప్రకటించారు. తమ రాష్ట్రం తరఫున ఆటగాళ్లందరికీ రూ. 15 లక్షలు, సహాయక సిబ్బందికి రూ. 10 లక్షలు ఇస్తున్నట్లు వెల్లడించారు. అలాగే ఒడిశాకు చెందిన అమిత్ రోహిదాస్ కు రూ. 4 కోట్ల రివార్డును ఇస్తున్నట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ హాకీ ప్లేయర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు.

తమ రాష్ట్రాల తరుపున పాల్గొన్న హాకీ క్రీడాకారులకు పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు నగదు నజరానాలు ప్రకటించారు.. ఒక్కొ క్రీడాకారుడికి కోటీ రూపాయిలు ఇవ్వనున్నట్లు వెల్లడించాయి.






# విజయవంతంగా సిఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన



తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన చేశారు. ఆయనతోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అధికార బృందం కూడా అమెరికా పర్యటించింది. న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటించి పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. పరిశ్రమల స్థాపన ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో అమెరికా వచ్చినప్పుడు ఆయనకు ఘన స్వాగతం లభించింది. అమెరికాలోని ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, ఇతర తెలుగు ప్రముఖులు, అసోసియేషన్ ప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పలు సంస్థలను సందర్శించారు. పలువురితో సమావేశమయ్యారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. పరిశ్రమలను ఏర్పాటు చేసేలా వారిని ఒప్పించారు. ప్రభుత్వం తరపున వారికి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం న్యూయార్క్ నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశాలు, చర్చలు జరిపింది. ఈ సందర్భంగా ప్రపంచంలోనే అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజీ, అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజీని రేవంత్‌రెడ్డి సందర్శించారు. సీఎం వెంట మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా వారితో సమావేశమై వివరాలను తెలుసుకున్నారు.

తెలంగాణ మహిళా పారిశ్రామికవేత్తలకు పెద్ద ప్రోత్సాహకంగా, అమెరికాకు చెందిన ప్రముఖ వాల్ష్ కర్రా హోల్డింగ్స్ (WKH) సంస్థ తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని వీ-హబ్ (ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ హబ్) లో 5మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది.

అమెరికా పర్యటనలో భాగంగా న్యూయార్క్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో వాల్ష్ కర్రా హోల్డింగ్స్ సంస్థ ప్రతినిధులు, వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల ఒప్పందాలపై సంతకాలు చేశారు. రాబోయే ఐదేండ్లలో 100 మిలియన్ డాలర్ల (రూ.839 కోట్ల) పెట్టుబడులను తెలంగాణ కేంద్రంగా పురుడుపోసుకుంటోన్న స్టార్టప్ కంపెనీల్లో పెట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వాల్ష్ కర్రా హోల్డింగ్స్ సహ వ్యవస్థాపకులు ఫణి కర్రా, గ్రేగ్ వాల్ష్ ముఖ్యమంత్రి బృందానికి వివరించారు. ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణ లో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఇరవై వేల మంది ఉద్యోగులుండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాగ్ని జెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. అభివృద్ధిపథంలో హైదరాబాద్.. తెలంగాణ రాష్ట్రం ఉపాధి, ఉద్యోగ, వ్యాపార రంగాలకు కేంద్ర బిందువుగా మారుతోందన్న విషయాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర బృందం కంపెనీ ప్రతినిధులకు వివరిం చింది. ఈ నేపథ్యంలో మరో 15 వేల మందికి ఉపాధి కల్పించేందుకు కాగ్నిజెంట్ కొత్త సెంటర్‌ను హైదరాబాద్ లో ప్రారంభిచనుంది. గత ఏడాది తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటన సందర్భంగా ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం..ఆ కంపెనీ సీఈవో రవికుమార్, ప్రతినిధుల బృందంతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.

ఆర్సీసియం సంస్థతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ద్వారా దాదాపు 500



## న్యూయార్క్‌లో సిఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎన్నారైలు

అమెరికాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘనస్వాగ తం లభించింది. న్యూయార్క్ విమానా శ్రయం చేరుకున్న సిఎం బృందానికి ఎన్నారైలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అభిమానులు జై రేవంతన్న జైజై రేవంతన్న రేవంతన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదా లు చేశారు. అభిమానులు, కాంగ్రెస్ ఎన్నారైలు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. విమానాశ్రయానికి పెద్ద ఎత్తున అభిమానులు తరలి వచ్చారు. రేవంత్ రెడ్డి పదిరోజుల పాటు అమెరికాలో పర్యటిస్తారు. అక్కడ దిగ్గజ కంపెనీ ల అధినేతలతో సమావేశం కానున్నారు. ఆ తర్వాత దక్షిణ కొరియాలో పర్యటించనున్నారు. తెలంగాణ కు పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్ రెడ్డి, ఆయన బృందం విదేశాలలో పర్యటిస్తోంది. ఆగస్టు 14న తిరిగి తెలంగా ణకు రానున్నారు. 10 రోజుల పర్యటన కోసం అమెరికా వెళ్లారు సీఎం. అక్కడ తెలుగువారు బోకేలతో రేవంత్ కు ఘన స్వాగతం పలికారు.

హై ఎండ్ టెక్ ఉద్యోగాలు లభిస్తాయి. స్వచ్ఛ్ బయో సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటిచింది. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా ఐదు వందల మందికి కొలువులు రానున్నాయి. మరో సంస్థ ట్రైజిన్ టెక్నాలజీస్ హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవెలప్మెంట్, డెలివరీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా దాదాపు 1000 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. హెచ్?సీఏ హెల్త్ కేర్ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరించేందుకు అంగీకారం తెలిపింది. గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాది వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనున్నట్టు కార్నింగ్ సంస్థ వెల్లడించింది. వీవీంట్ పార్మా 400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపింది. ఈ సంస్థ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. చార్లెస్ స్వాబ్ హైదరాబాద్ లో భారతదేశంలోనే మొదటి టెక్నాలజీ డెవెలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. ఈ సంస్థ ఇండియాలో ఎంచుకున్న మొట్టమొదటి నగరం హైదరాబాద్ కావడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం అయ్యేందుకు వరల్డ్ బ్యాంకు సంసిద్ధతను ప్రకటించింది.



### ఎన్నారైలతో మీటింగ్

తెలంగాణ రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో ఎన్నారైలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎన్నారైలు ఏర్పాటు చేసిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా దారిపొడవునా భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..' అని ఎన్నారైలలో ఉత్సాహం నింపారు. 'గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను" అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువకుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఇన్ పుట్ సబ్సిడీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. భవిష్యత్తు ప్రణాళికలతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. తమ పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావు లేదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని

## తెలంగాణలో కాగ్నిజెంట్ కొత్త సెంటర్ 15 వేల మందికి ఉద్యోగాలు



ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణ లో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఇరవై వేల మంది ఉద్యోగులుండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది.

అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. అభివృద్ధిపథంలో హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం ఉపాధి, ఉద్యోగ, వ్యాపార రంగాల కు కేంద్ర బిందువుగా మారుతోంది. ఇప్పుటికే కొత్త సంస్థలు, ఐటీ కంపెనీల రాకతో ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతూ వస్తున్నాయి. ఇందులో భాగంగానే మరో 15 వేల మందికి ఉపాధి కల్పించేందుకు కాగ్నిజెంట్ కొత్త సెంటర్ ను హైదరాబాద్ లో ప్రారంభిచనుంది.

## పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన

తెలంగాణలో పెట్టుబడులకు పేరొందిన కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వివింట్ ఫార్మా కంపెనీ ముందుకొచ్చింది. రూ.400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీ ద్వారా దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ముఖ్యమంత్రి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారుల బృందంతో వివింట్ కంపెనీ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీ ఆర్ అండ్ డీ కేంద్రం ఉంది. దాని విస్తరణలో భాగంగా హైదరాబాద్లో తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది.జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా ముందుకు రావటంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. తెలంగాణలో అన్ని పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని, జీనోమ్ వ్యాలీ ఔషధ కంపెనీలను తప్పకుండా ఆకర్షిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.




WOMEN EMPOWERMENT TELUGU ASSOCIATION
WETA
www.wetaglobal.org
శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు
ఐటీ. శాసనసభా వ్యవహారాల శాఖా మాత్యులు
శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి
రోడ్లు. భవనాల శాఖా మాత్యులు
మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రంలో అనేక పథకాలను
అమలుచేస్తూ భారతావనికే ఆదర్శంగా నిలిచిన ప్రజానాయకుడు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
శ్రీఎనుమల రేవంత్ రెడ్డి గారు
అమెరికా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా
వారికి ఇవే మా హృదయ పూర్వక
స్వాగతం-సుస్వాగతం
Executive Committee
Board of Directors
Dr. Abhiteja Konda (Advisory Co-Chair)
Sailaja Kalluri (President)
Navya Smruthi Reddy (Secretary & International VP)
Pooja Lakkadi (Treasurer)
Anuradha Alisetty (BOD Members/Sponsor Chair)
Suguna Reddy (BOD Media Chairperson)
Vishwa Vemireddy (Board of Directors)
Hyma Reddy (BOD, Hospitality Chair)
Ratnamala Vanka (Community/Outreach Chair)
Prethi Reddy (BOD)
Regional Vice-Presidents
Standing Committee
Dr. Anupama Gotimukula
Prathima Reddy
Rekha Reddy (Sacramento, CA)
Jyothi Reddy (Tri Valley, CA)
Chandana Reddy (Bay Area, CA)
Grace Gollapalli (Central Valley, CA)
Chaitanya Poloju (East-Coast Cultural Chair)
Sri Sudha Saranu (Hospitality Co-Chair)
Sunitha Gampa (Social Media Chair)
WOMEN EMPOWERMENT TELUGU ASSOCIATION
ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్




## హైదరాబాద్‌లో జొయటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ విస్తరణ

ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయటిస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కేపబులిటీ సెంటర్‌ను విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ కార్యకలాపాలు ప్రారంభించనుంది. దీని వల్ల వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. హైదరాబాద్‌లోని జొయటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీ శ్రీధర్ బాబు తో పాటు కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు.

హైదరాబాద్‌లో తమ జొయటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించాలన్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్ గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయని అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జొయటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరి కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందని అన్నారు.

తెలంగాణలో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జొయటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

## “ఫ్యూచర్ స్టేట్”గా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నగర స్వరూప స్వభావాలను మార్చబోయే ఏఐ సిటీ, స్కిల్ యూనివర్సిటీ, నెట్ జీరో సిటీ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం “ది ఫ్యూచర్ స్టేట్” కు పర్యాయపదంగా మారుతుందని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. ఇలాంటి సందర్భంలో సెమి కండక్టర్ కంపెనీల పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఇండియన్ కాన్సులేట్ జనరల్ %జ+ఞౌఖీూ%, యూఎస్ - ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం %ఖూ×ఞౌఖీశీతీబఎ% సంయుక్తంగా ఏర్పాటు చేసిన సెమీకండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

తెలంగాణలో చేపడుతున్న కొత్త ప్రాజెక్టులను వివరిస్తూ, “మీ భవిష్యత్తును ఆవిష్కరించుకోండి. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం” అని పిలుపునిచ్చారు. ‘ఇప్పటివరకు మేము న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించాం. ఇప్పుడు కాలిఫోర్నియాలో ఉన్నాం. అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేకత ఉంది. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ స్టేట్ నినాదం. టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారు. కాలిఫోర్నియాకు యురేకా అనే నినాదం ఉంది. దేశంలో రాష్ట్రాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాలేమీ లేవు. ఇకనుంచి తెలంగాణ రాష్ట్రానికి అటువంటి ఒక లక్ష్య నినాదాన్ని ట్యాగ్ లైన్‌గా పెట్టుకుందాం. ఇకపై తెలంగాణ రాష్ట్రానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశిస్తున్నాం. తెలంగాణ “ఫ్యూచర్ స్టేట్” గా పిలుద్దాం..’ అని సీఎం ప్రకటించారు. ఈ లక్ష్య సాధనలో భాగస్వాములు కండి. మీ అందరినీ తెలంగాణకు ఆహ్వానిస్తున్నామని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.



వేగంగా సాధించే తమ ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యమిస్తామని చెప్పారు. ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగింది.. గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారు. వచ్చినా అది ఉ ఒడనే ఉండదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేని పోని అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాలకోరుల మాటలు తప్పని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్ ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం అని సీఎం ప్రకటించారు. మీ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారని ప్రవాసులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించాలని స్వాగతించారు.

తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు , సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా



అమెరికాలోని ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడుతూ, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని ఎన్నారైలు అభినందించారు. హైదరాబాద్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, భవిష్యత్తు ప్రణాళికలను అందరూ ప్రశంసించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రచారంలో ప్రభుత్వంతో కలిసి పాల్గొంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే పాటలు, నృత్యాలతో కూడిన భారీ ప్రదర్శనను చిన్నారులు ఏర్పాటు చేశారు.

వాషింగ్టన్ డీసీలో కూడా ప్రవాస భారతీయులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడారు. వివిధ నగరాల్లో కూడా ఎన్నారైలతో సమావేశమై తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంలో సహకరించాలని కోరారు.

# డల్లాస్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి సిఎం రేవంత్ నివాళి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డల్లాస్ లోని మహాత్మ గాంధి మెమోరియల్ స్టలి సందర్శించారు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కూడ వెంట వున్నారు,CGI Houston శ్రీ మంజునాద్ చెనీరప్ప, ఎంజీఎం ఛైర్మన్ డా. తోటకూర ప్రసాద్, బోర్డు సభ్యులు రావ్ కలవాల, మురళి వెన్నం, సుష్మ మల్హోత్రా, బిఎన్ రావు, కమల్ కుషల్ రాజీవ్ కామత్ ముఖ్యమంత్రి మంత్రులకు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిగారు డల్లాస్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు.



తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కి మరియు కౌన్సిలేట్ జనరల్ శ్రీకర్ రెడ్డికి బే ఏరియాలో స్వాగతం పలుకుతున్న FOG చైర్ పర్సన్ జో శర్మ (జ్యోస్న )



## అమెరికా న్యూయార్క్ లో భారత అంధుల క్రికెట్ జట్టును కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా, లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్ప బలం మనలో ఉండటం ప్రధానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రిగారు న్యూయార్క్ నగరంలో భారత అంధుల క్రికెట్ జట్టు క్రీడాకారులను కలుసుకున్నారు. వారిని కలుసుకున్న సందర్భం తనకు లభించిన ఒక అమూల్యమైన అవకాశంగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి గారు అన్నారు. వారితో ఆప్యాయంగా కొద్దిసేపు ముచ్చటించారు. జీవితంలో ఎలాంటి సవాళ్లయినా ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని వారి నుంచి నేర్చుకోగలమన్నారు. వారిలోని స్పూర్తిని అభినందిస్తూ వారికి ముఖ్యమంత్రి గారు శుభాకాంక్షలు తెలియజేశారు.



USA లోని కాలిఫోర్నియాలోని ఇండియన్ కాన్సులేట్ జనరల్ హోస్ట్ చేసిన AI బిజినెస్ రౌండ్ టేబుల్‌లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడి



కాలిఫోర్నియాలోని పాలో ఆల్టోలో అడోబ్ సిస్టమ్స్ సీఈవో శాంతను నారాయణ్‌తో సీఎం రేవంత్ రెడ్డి ఫలవంతమైన సంభాషణ



ష్వాబ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు శ్రీ డెన్నిస్ హోవార్డ్, శ్రీ రామ బొక్కాతో టీఎస్ సీఎం రేవంత్ రెడ్డి సమావేశం



HCA Healthcare హైదరాబాద్ లో విస్తరణలో భాగంగా గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ప్రతినిదులు సిఎం రేవంత్ రెడ్డి ఆమెరికా లో కలిశారు



# అమెరికా అధ్యక్ష ఎన్నికలు...
# బరిలో కమలాహారీస్, ట్రంప్

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ తరపున కమలా హారిస్ అభ్యర్థిత్వం ఖరారైంది. బైడెన్ అభ్యర్థిత్వం వేళ దాదాపు ఏకపక్షంగా కనిపించిన అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార సరళిలో కమలాహారీస్ వచ్చిన తరువాత అనూహ్య మార్పులు కనిపిస్తున్నాయి. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో ధీటుగా మాట్లాడలేక తడబడి, చివరకు తప్పుకున్న బైడెన్ అభ్యర్థిగా ఉన్నంతకాలం ట్రంప్ ముందంజలో ఉండటం తెల్సిందే. తాజా డెమొక్రటిక్ పార్టీ తరపున కమలా హారిస్ రంగంలోకి దిగాక పోరు హెూరాహెూరీగా సాగుతోందని విశ్లేషణలు వెలువడ్డాయి. వీటికి బలం చేకూరుస్తూ తాజా సర్వేలో ట్రంప్ కంటే కమల హారిస్‌కే ఆదరణ ఒక శాతం ఎక్కువగా ఉందని తేలింది. సీబీఎస్ న్యూస్/యూగవ్ సంస్థ చేపట్టిన సర్వేలో కమల ఆధిక్యం కనబరిచారు. ట్రంప్ అధ్యక్ష పదవిలో మానసికంగా స్థిమితంగా ఆలోచించగలరని 51 శాతం మంది, కమల మెరుగ్గా పరిపాలించగలరని 64 శాతం చెప్పారు. మరోవైపు అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీకి దిగిన కమలా హారిస్ ప్రచారం ముమ్మరం చేశారు. పెన్సిల్వేనియాలో భారీ ప్రచార సభలో మాట్లాడారు. తన ఉపాధ్యక్ష అభ్యర్థి టిమ్ వాల్జ్‌ను దేశ ప్రజలకు పరిచయం చేశారు. ఆయన ఉన్నత స్థాయికి ఎదిగిన తీరును వివరించారు. ఆయన కేవలం గవర్నర్ మాత్రమే కాదు, అంతకుమించి ఎంతో గొప్ప వ్యక్తి అని చెప్పారు. అమెరికా ప్రగతి కోసం, ప్రజల సౌభాగ్యం కోసం తాము కలిసి పని చేయబోతున్నామని వెల్లడించారు. అమెరికాకు అన్నివిధాలా అర్హుడైన ఉపాధ్యక్షుడు టిమ్ వాల్జ్ అని ప్రశంసించారు. కమలా హారిస్ మాట్లాడిన అనంతరం టిమ్ వాల్జ్ ప్రసంగం ప్రారంభించారు. జనం చప్పట్లు, కేకలతో హర్షామోదాలు వ్యక్తం చేశారు. మనకు మరో 91 రోజులపాటు సమయం మాత్రమే ఉందని, ఎన్నికల్లో విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. అవిశ్రాంతంగా కష్టపడి పనిచేద్దామని పిలుపునిచ్చారు. మరణించిన తర్వాతే మనకు నిద్ర అని వ్యాఖ్యానించారు. మరోవైపు ఏబీసీ న్యూస్ సర్వేలో ఆసక్తికరమైన అంశం బయటపడింది. వాల్జ్ ఎవరో తమకు ఇప్పటిదాకా పెద్దగా తెలియదని ప్రతి 10 మందిలో 9 మంది చెప్పారు. ఉపాధ్యక్ష అభ్యర్థిగా పేరు ఖరారైన తర్వాతే ఆయనెవరో తెలిసిందని అన్నారు.





ఫాక్స్ న్యూస్ చానెల్‌లో డిబేట్‌కు రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనను డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ తోసిపుచ్చారు. నిజానికి అధ్యక్షుడు జో బైడెన్ ఆ పార్టీ అభ్యర్థిగా ఉండగా ఆయనతో సెప్టెంబర్ 10న ఏబీసీ చానల్లో రెండో డిబేట్‌కు ట్రంప్ అంగీకరించారు. అనంతరం బైడెన్ బదులు హారిస్ అభ్యర్థి అవడం తెలిసిందే. ఏబీసీ బదులు ఫాక్స్ న్యూస్ చానల్లో సెప్టెంబర్ 4న డిబేట్‌కు సిద్ధమని ట్రంప్ శనివారం ప్రకటించారు. దీన్ని హారిస్ తప్పుబట్టారు. "ఎక్కడైనా ఎప్పుడైనా చర్చకు సిద్ధమన్న ట్రంప్ ఇప్పుడేమో ఫలానా సమయంలో, ఫలానా చోటే అనడం ఆశ్చర్యకరం. అంగీకరించిన మేరకు సెప్టెంబర్ 10న ఏబీసీ న్యూస్‌లో చర్చకు నేను సిద్ధం. ఆయన పాల్గొంటారని ఆశిస్తున్నా" అన్నారు. డిబేట్‌కు ట్రంప్ భయపడుతున్నారని హారిస్ ప్రచార బృందం వ్యాఖ్యానించింది. ఆయన తమాషాలు మానుకోవాలని హితవు పలికింది.

**కమలాహారీస్‌పై ట్రంప్ విమర్శలు**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రధాన ప్రత్యర్థిగా పోటీ చేస్తున్న కమలాహారీస్‌పై ట్రంప్ విమర్శలు ఎక్కుపెట్టారు. ఆమెపై జాతివివక్ష వ్యాఖ్యలు చేశారు. కమలా హారిస్ భారతీయురాలా? లేక నల్ల జాతీయురాలా? అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ఆమె చాలాకాలంగా భారతీయ సంతతికి చెందిన అమెరికన్‌గా తెలుసని, ఇప్పుడు హఠాత్తుగా నల్లజాతీయురాలినని చెప్పుకొంటున్నారని ఎద్దేవా చేశారు. ఆమె ఏదో ఒకదానికి కట్టుబడితే గౌరవిస్తానని, కానీ గతంలో భారతీయ వారసత్వం గురించి చెప్పుకున్న ఆమె అకస్మాత్తుగా నల్లజాతి వైపు మలుపు తిరిగారని, ఎవరైనా దానిని పరిశీలించాలని వ్యాఖ్యానించారు. న్యాయవాదిగా ఆమె బార్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని, పాస్ అవుతానని కూడా ఆమె అనుకోలేదని, ఆ తరువాత ఏమి జరిగిందో తనకు తెలియదని ఎద్దేవా చేశారు. అంతకుముందు రోజు ఫాక్స్‌న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సైతం ట్రంప్ అభ్యంతరకరంగా మాట్లాడారు. కమల అధ్యక్షురాలిగా ఎన్నికైతే ప్రపంచవ్యాప్తంగా నేతలు ఆమెను ఆట బొమ్మలా చూస్తారని, ఆమె చుట్టూరా తిరుగుతారని వ్యాఖ్యానించారు.

మరోవైపు డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ మధ్య అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రెసిడెన్షియల్ డిబేట్ జరిగే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. సెప్టెంబర్ 10న ఏబీసీ చానల్లో హారిస్‌తో జరగాల్సిన డిబేట్ నుంచి తప్పుకుంటున్నట్లు ట్రంప్ ప్రకటించారు. "నిజానికది జో బైడెన్‌తో జరగాల్సిన డిబేట్. ఆయన ఎన్నికల బరి నుంచి తప్పుకున్నందున ఆ డిబేట్ కూడా రద్దయినట్టే" అని వాదించారు. ఈ మేరకు సొంత సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్'లో తాజాగా ట్రంప్ పలు పోస్టులు పెట్టారు. ఫాక్స్ న్యూస్ చానల్లో అయితేనే డిబేట్‌కు వస్తానంటూ మెలిక పెట్టారు. "సెప్టెంబర్ 4న పెన్సిల్వేనియాలో ఫాక్స్ స్టూడియోలో హారిస్ చర్చకు రావాలి. ఖాళీ స్టూడియోలో కాకుండా కిక్కిరిసిన ప్రేక్షకుల నడుమ డిబేట్ చేద్దాం" అని సవాలు విసిరారు. దీనిపై హారిస్ వర్గం మండిపడింది. పిరికితనంతో డిబేట్ నుంచి ట్రంప్ పారిపోతున్నారంటూ ఎద్దేవా చేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ రాకపోయినా కేవలం హారిస్‌తో ఏబీసీ డిబేట్ కొనసాగుతుందా అన్నది చూడాల్సి ఉంది. డెమొక్రాట్ల తరపున అధ్యక్షుడు బైడెన్‌కు బదులు హారిస్ అధ్యక్ష రేసులో అడుగు పెట్టినప్పటి నుంచీ ఆమెతో డిబేట్‌కు ట్రంప్ వెనకా ముందాడుతూ వస్తున్నారు. తామిద్దరి గురించీ అమెరికన్లకు ఇప్పటికే అంతా తెలుసంటూ వ్యాఖ్యలు చేశారు.

## రాష్ట్రపతి ముర్ముకు ఫిజి అత్యున్నత పౌర పురస్కారం




భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిజి దేశపు అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. కంపానియన్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ఫిజి పురస్కారాన్ని ఆ దేశ ప్రభుత్వం రాష్ట్రపతికి ప్రదానం చేసింది. ఇక్కడ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఫిజి అధ్యక్షుడు రటు విలియమే మైవాలిలి కటోనివెరె చేతుల మీదుగా రాష్ట్రపతి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రెండు రోజుల ఫిజి పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముర్ము ఫిజి పార్లమెంట్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల సంబంధాలను ప్రస్తుతించారు.




# తానా ఫౌండేషన్ చేయూత.. విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లో 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను పంపిణీ చేశారు. దాదాపు రూ. 7 లక్షల విలువైన ఈ స్కాలర్‌షిప్ లను గౌతమ్ అమర్నేని, వారి కుటుంబం స్పాన్సర్ చేసింది. ఈ సందర్భంగా గౌతమ్ అమర్నేని మాట్లాడుతూ పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను పంపిణీ చేసే అవకాశం ఇచ్చినందుకు తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, ఫౌండేషన్ శశికాంత్ వల్లేపల్లి, కో-ఆర్డినేటర్ శ్రీకాంత్ పోలవరపులకు ధన్యవాదాలు తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి మాట్లాడుతూ తానా ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చేయూత ద్వారా అనేకమంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ లను ఇచ్చి వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకోలేక పోతున్నవారికి తమవంతుగా సహాయం అందిస్తున్నామన్నారు. అలాగే వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యసేవలను కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తానా నాయకులకు, ఫౌండేషన్ ట్రస్టీలకు, దాతలకు, పడాల ట్రస్ట్ డైరెక్టర్ రవీంద్ర తంగిరాలకు ధన్యవాదాలు చెబుతున్నట్లు శశికాంత్ వల్లేపల్లి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# సినీ గీతాల ధ్రువతారలకు అక్షరాంజలి




తానా ప్రపంచసాహిత్యవేదిక ఆధ్వర్యంలో – ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న "నెల నెలా తెలుగు వెలుగు" సాహిత్య కార్యక్రమం – 70వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్యసమావేశం శనివారం, ఆదివారం రెండురోజుల ప్రత్యేక కార్యక్రమంగా ఘనంగా జరిగింది. "సినీగీతాల ధ్రువతారలకు అక్షరాంజలి" అనే పేరున నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధప్రతిష్టులైన పాతికమందికి పైగా సినీగీత రచయితలు సృష్టించిన సాహిత్యంపై చాలామంది ప్రముఖులు హాజరై విశ్లేషణ చేశారు. తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ– "ప్రపంచంలోనే మొట్టమొదటి ఆంగ్లశబ్దచిత్రం "ద జాజ్ సింగర్" అని, మొదటి భారతీయ హిందీ శబ్దచిత్రం "ఆలం ఆరా" అని, మొట్టమొదటి తెలుగు శబ్దచిత్రం "భక్త ప్రహ్లాద" అని పేర్కొంటూ ఆయా చిత్రాల విశేషాలు, వాటిలోని పాటల వివరాలను పంచుకున్నారు. డా. తోటకూర ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.ఏ.కె రంగారావు గార్ని సభకు పరిచయం చేస్తూ ... వివిధ తెలుగు, ఆంగ్ల పత్రికలలో సినిమాలపై ఎన్నో వ్యాసాలు రాసిన రచయిత, ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో 52 వేలకు పైగా '78 ఆర్ పి మ్' రికార్డ్లు సేకరించిన వారు, ప్రపంచంలోని వివిధ భాషల్లో లక్షా పాతిక వేల వరకు ట్రాక్స్ కల్గిఉన్న వ్యక్తి, సినీ సంగీత, సాహిత్యాలపై విశేషమైన ప్రతిభ, లోతైన అవగాహన కల్గిన విశ్లేషకుడు, రచయిత, కాలమిస్ట్, నాట్యకారుడు, రికార్డ్ కలక్టర్, జంతు ప్రేమికుడు, ఒక విజ్ఞాన భాండాగారం వి.ఏ.కె అంటూ అభివర్ణించారు.

ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత, సుప్రసిద్ధ సినీ సంగీత, సాహిత్య విశ్లేషకులు శ్రీ వేంకట ఆనంద కుమార కృష్ణ (వి.ఏ.కె) రంగారావు, చెన్నై నుండి హాజరై సినిమా పాటలు ముఖ్యంగా పాత పాటలు ఇప్పటికీ సజీవంగా ఉంటూ మనం ఎప్పుడు విన్నా మన మనసుకు ఆహ్లాదం కల్గిస్తున్నాయి అంటే అది కేవలం అంత గొప్ప సాహిత్యం సృష్టించిన గీతరచయితల గొప్పదనమే అన్నారు. తన మనసుకు బాగా నచ్చిన చిత్రాలు, పాటలపై సోదాహరణ ప్రసంగం చేసి అందరిని ఆకట్టుకున్నారు.

# ప్రముఖ భరతనాట్యం కళాకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత



భరతనాట్య కళాకారిణి యామిని కృష్ణమూర్తి(84) మ-రణించారు. ఆమె గత కొంత కాలంగా వయోభార సమస్యల తో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఢిల్లీలో కన్నుమూశారు. ఆమె స్వస్థలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అన్నమ య్య జిల్లా మదనపల్లె. 1940లో జన్మించిన ఆమె, వేల సంఖ్యలో భరతనాట్య ప్రదర్శనలిచ్చారు. యామిని పుట్టుకతో తెలుగమ్మాయి కావచ్చు కానీ ఆమె పెరిగింది తమిళనాడులో. చిన్న వయసులోనే కుటుంబంతో సహా తమిళనాడుకి వచ్చారు. శివాలయంలో ఉన్న నటరాజ విగ్రహాన్ని చూసి మైమరచిపోయిన ఆమె నాట్యం నేర్చుకోవాలని నిర్ణయించుకున్నారు. యామిని రుక్మిణీ దేవి అరుండేల్ కళాక్షేత్రంలో నృత్యం నేర్చుకోవడం ప్రారంభించారు. ప్రాథమిక నైపుణ్యాలను నేర్చుకున్న తరువాత, ఆమె ప్రసిద్ధ ఎల్లప్ప పిళ్లై, తంజావూరు కిట్టప్ప పిళ్లై వద్ద నృత్యాలు నేర్చుకోవడానికి కాంచీపురం వెళ్లారు. 1957లో తిరిగి చెన్నైకి వచ్చాక అనేక ప్రదర్శనలు ఇచ్చి అతి తక్కువ కాలంలో తారగా మారారు. భరత నాట్య నృత్యకారిణి యామిని కృష్ణమూర్తి జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా దేశానికి పేరు తెచ్చారు. చిన్నప్పటి నుంచి డ్యాన్స్ అంటే ప్రేమ ఉన్న యామిని తన జీవితమంతా ఈ కళకే అంకితం చేశారు. డ్యాన్స్‌తో పాటు, యామిని కర్ణాటక గాత్ర సంగీతం, వీణ వాయించడంలో కూడా శిక్షణ తీసుకున్నారు. ఈ నృత్య రూపాలను ప్రదర్శించి దేశ విదేశాల్లో ప్రాచుర్యం పొందాడు. 1990లో ఆమె ఢిల్లీలో సొంత డ్యాన్స్ స్టూడియో యామిని స్కూల్ ఆఫ్ డ్యాన్స్‌ను ప్రారంభించారు. ఆమె తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా (రెసిడెంట్ డ్యాన్సర్) గౌరవం పొందారు. కూచిపూడికి టార్చ్ బేరర్‌గా మారారు.

మూడు అత్యున్నత పురస్కారాలు..

కళారంగానికి చేసిన సేవలకుగానూ కృష్ణ మూర్తి పద్మశ్రీ (1968), సంగీత నాటక అకాడమీ అవార్డు (1977), పద్మ భూషణ్ (2001), పద్మ విభూషణ్ (2016)తో సహా అనేక అవార్డులను అందుకున్నారు.

# వైభవంగా టిటిఎ బోనాల జాతర

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూజెర్సీలో తెలుగు ప్రవాసీయులు "న్యూజెర్సీ బోనాల జాతర" పేరుతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాసం చివరి వారం సందర్భంగా నిర్వహించే మహంకాళీ బోనాలను న్యూజెర్సీలోని ఓం శ్రీసాయి బాలాజీ టెంపుల్ అండ్ కల్చరల్ సెంటర్‌లో కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం వరకు బోనాల జాతర కోలాహలంగా జరిగింది. దాదాపు 500కు పైగా తెలుగు కుటుంబాల వారు ఉత్సాహంగా పాల్గొనడంతో తెలంగాణా పల్లె వాతావరణం నెలకొంది. ఉదయం 12 గంటలకు ప్రారంభమైన అమ్మ వారి ఊరేగింపు, డప్పు వాయిద్యం, పోతరాజు విన్యాసాలు, అలంకారంతో ఉన్న అమ్మవారిని తన హస్తాలతో మోస్తున్న మందిరం ముఖ్య అర్చకులు, తెలంగాణ కట్టు బొట్టుతో చక్కగా తయారై బోనాలను తలపై





పెట్టుకొని నడుస్తున్న మహిళలు, యువత నృత్యాలు.. ఈ కార్యక్రమంలో అడ్వైజరీ కౌన్సిల్ కో ఛైర్ పర్సన్ డాక్టర్ మోహన్ రెడ్డి పటోళ్ల ఆర్గనైజింగ్ బృంద సభ్యులంతా సపరివారంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఓం శ్రీ సాయి బాలాజీ మందిరం స్థాపకులు సూర్య నారాయణ మద్దుల అందరినీ సహృదయంతో ఆహ్వానిస్తూ మందిరం గురించి వివరించారు. మందిరం కార్యనిర్వాహక వర్గం సభ్యులందరూ టిటిఎకు చక్కటి సహకారం అందించారు. బోనాల కోసం కావాల్సిన సామాగ్రిని ఇండియా నుంచి అతి తక్కువ సమయంలో న్యూజెర్సీకి తీసుకురావటంలో నర్సింహా కృషి చేశారు. అతిథులను ఆహ్వానించటంతో పాటు కార్యక్రమాన్ని ఎలాంటి విఘ్నాలు లేకుండా నిర్వహించటంలో శివ తన వంతు పాత్ర పోషించారు. ఆలయ నిర్వాహకులతో సుధాకర్ సమన్వయం చేసుకున్నారు. పూజకు సంబంధించిన సామాగ్రిని స్థానికంగా ఉన్న వివిధ స్టోర్ల నుంచి శ్రీని సేకరించారు. మరోవైపు.. అరుణ్ ఆర్కాల, ప్రశాంత్ నలుబంధు, శ్రీనివాస్ రెడ్డి మాలి, నవీన్ కోలురు, రాజా నీలం, శ్రీనివాస్ జక్కిరెడ్డి, వెంకీ, సాయిరామ్ గాజుల, అనుదీప్, రఘు బృందం.. తొట్టెలు సిద్ధం చేయటంలో, అన్న ప్రసాదం ఏర్పాటుకు కృషి చేశారు. వీరితో పాటు టీటీఏ మహిళా బృందం.. శైలజా పటోళ్ల, దీపా జలగం, వాణి పెరుక, కవిత యరవ, నవ్య రెడ్డి, లలిత రెడ్డి తదితరులతో పాటు పలువురు మహిళల సహకారంతో ఈ వేడుక విజయవంతమైంది. వీఆర్‌పీలు ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. బోనాల జాతరకు వందలాదిగా వచ్చి వేడుకను దిగ్విజయం చేసిన వారందరికీ



# సింగపూర్‌లో వైభవంగా బోనాల జాతర

సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో జులై 14న బోనాల జాతర వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో వేలాదిమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తి గీతాలు, ఒగ్గు కళ, డోలు నృత్యం వంటి జానపద సంస్కృతి ప్రదర్శనలతో ఆనందోత్సాహాలతో పండుగ చేసుకున్నారు. ఏటా చేసుకొనే ఈ వేడుకలకు బోయిన స్వరూప, పెద్ది కవిత, సరితాదేవి తుల, దీపారెడ్డి, మోతే సుమతి, గంగా స్రవంతి, సంగీత తదితరులు కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో బోనాలను నియమ నిష్ఠతో సిద్ధం చేయడంతో ప్రారంభమైన ఈ వేడుకలు సంప్రదాయ, సాంస్కృతిక ప్రాముఖ్యతను తెలిపాయి. ఈ వేడుకల్లో మహిళలు, చిన్నారులు అంతా జానపద సంగీతానికి అనుగుణంగా ఉత్సాహంతో నృత్యాలు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. ఒగ్గు కళాకారుడు నక్కా నరేష్ చేసిన ప్రదర్శన అందరి హృదయాలను ఆకట్టుకుంది. ఒగ్గు (డమరుకం)తో నరేష్ 10 నిమిషాల పాటు పాటలు పాడుతూ డప్పుని వాయిస్తూ అమ్మ వారికి బోనం తీసుకువస్తూ చేసిన నృత్యం పిల్లల్ని, పెద్దల్ని కట్టిపడేసింది. పెద్దపులి ఆట, పోతురాజు వేషధారణ, వారి ఆహార్యం, మనోహరమైన జానపద నృత్యప్రదర్శన ఈ కార్యక్రమానికి మరింత ఆకర్షణగా నిలిచాయి. సింగపూర్‌లో తెలుగువారి ఐక్యత, సాంస్కృతిక గొప్పతనం అందరికీ ఈ కార్యక్రమం చాటి చెప్పిందని, ఈ జాతర సజావుగా జరిగేందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ గౌరవ కార్యదర్శి పోలిశెట్టి అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

# మాట ఆధ్వర్యంలో బోనాల జాతర



మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణాలో ప్రత్యేకంగా అమ్మవారిని పూజించి బోనం సమర్పించే ఈ వేడుకను వైభవంగా చేశారు. హైదరాబాద్ లాల్‌దర్వాజ లష్కర్ బోనాల వేడుకను తలపించేలా న్యూజెర్సీలోని ఎడిసన్‌లో సాయిదత్తపీఠం శ్రీ శివ విష్ణు దేవాలయంలో బోనాల ప్రదర్శన, పోతురాజుల నృత్యాలతో అట్టహాసంగా నిర్వహించారు. అమెరికాలో తెలుగు ఆడపడుచులు బోనమెత్తారు. ఈ సందర్భంగా తెలుగు ప్రవాసీయులు సంప్రదాయ వస్త్రధారణలో భారీ సంఖ్యలో పాల్గొని పూజల్లో పాల్గొన్నారు. దేవాలయ నిర్వాహకులు, మాటా వారి సహకారంతో మహిళలంతా అమ్మవారికి పూజలు చేసి బోనం సమర్పించారు . తెలంగాణ - అమెరికా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. ఆషాడ మాసం చివరి వారం సందర్భంగా నిర్వహించే మహంకాళి అమ్మవారి బోనాలను డప్పు చప్పుళ్లతో, తొట్టెలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఊరేగింపులో చిన్నాపెద్దా అంతా అమ్మవారి పాటలకు నృత్యాలు చేస్తూ మైమరిచిపోయారు. ఈ వేడుకల్లో పోతురాజులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాయిదత్తపీఠం నిర్వాహకులు రఘుశర్మ శంకరమంచి కూడా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలపడంతో పాటు అమ్మవారిని స్వాగతించే పూజా కార్యక్రమం నుంచి బోనం సమర్పించడం వరకు ప్రతి కార్యక్రమాన్నీ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా జరిపించారు. అమెరికా వ్యాప్తంగా స్థిరపడిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఈ బోనాల జాతరలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ.. మాటా నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# టిసిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల కార్యక్రమం



'తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్)' ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండగ వేడుకలు ఆదివారం (21 జూలై 2024) మధ్యాహ్నం అత్యంత వైభవంగా జరిగాయి. భాగ్యనగరంలో ఉజ్జయిని మహంకాళి బోనాలు జరిగిన రోజున సింగపూరులో కూడా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని సభ్యులు తెలిపారు. ఈ బోనాల వేడుకలను స్థానిక 'సుంగే కేడుట్' లోని శ్రీ అరసకేసరి శివాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ బోనాల ఊరేగింపులో పోతురాజులు, పులి వేషాలు, తొట్టెలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకల్లో సింగపూ-ర్‌లో ఉన్న తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే కాకుండా.. ఇతరులు తో కలిపి సుమారు 1000 మంది వరకు భక్తులు పాల్గొన్నారు. తెలంగాణ మహిళలు భక్తి శ్రద్ధలతో దుర్గాదేవికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ వేడుకల్లో పాల్గొన్న తెలుగింటి ఆడపడుచులకు జిఆర్టి జెవెల్లర్స్ వారు తాంబూళంతో కూడిన గూడీ బ్యాగ్ అందజేసి అందరికీ బోనాలు పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రజలందరికి మహంకాళి తల్లి ఆశీస్సులు ఉండాలని టీసీఎస్ఎస్ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా టీసీఎస్ఎస్ వారు తొలిసారి 2017 లో బోనాల పండుగను నిర్వహించి సింగపూర్‌కు ఈ పండుగ ప్రాముఖ్యతని పరిచయం చేసిన రోజులను గుర్తు చేసుకొని సంతోషించారు. మన ఈ తెలంగాణ సంప్రదాయంలో ప్రధాన భూమిక పోషించే బోనాల పండుగతో ప్రేరణ పొంది తెలుగు వారందరు బోనాల వేడుకను జరుపుకోవడం సంతోషకరం. బోనాల జాతరలో పోతురాజు మరియు పులివేషాలతో జాతరకు కళ తెచ్చిన నేరెళ్ల శ్రీనాథ్, గౌడ లక్ష్మణ్, అయిట్ల లక్ష్మణ్ మరియు అరవింద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.



# కెనడాలో అంగరంగ వైభవంగా నోవా మల్టీ ఫెస్ట్ వేడుకలు

కెనడాలోని హాలిఫాక్స్, డార్ట్ మౌత్ ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగు వారు భారతీయ సంస్కృతి, సాంప్రదాయా లను ప్రతిబింబించేలా మల్టీఫెస్ట్-2024 వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశాల్ భరద్వాజ్ బృందం, సీఈవో జోసెఫ్ ఈ వేడుకలను ఘనంగా ప్రారంభించారు.

భారతీయ నృత్యాలు, యుద్ధ కళలు, సంగీతాన్ని ప్రదర్శించారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలను ప్రదర్శించే ఫ్యాషన్ షోను ఏర్పాటు చేశారు. భారతీయ దుస్తుల స్టాల్, భారతీయ ఆహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఏ దేశ మేగినా ఎందు కాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపర నీ జాతి నిండు గౌరవాన్ని అంటూ చిన్న పిల్లలు భారతీయ నృత్యం , శాస్త్రీయ సంగీతాన్ని ప్రదర్శించారు. అతిథులకు భారతీయ, తెలుగు వంటకాలను వడ్డించారు. శ్రీహరి రెడ్డి చల్లా, సురేష్ ప్రియాంక, శ్రీలేఖ, చంద్ర శ్రీలేఖ, మిలింద్, శ్రీకాంత్, రోహిత్, సోను, ప్రదీప్ సౌజన్య, ఆస్తా, కృష్ణవేణి, రత్నం, శ్యామల, సాత్వికీ, కావ్య తదితరులు ఈ సాంస్కృతిక, సంగీత కార్యక్రమాల్లో పాల్గొని ఆహుతులను ఆహ్లాదపరిచారు.

భారతీయ, తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులు దేశభక్తి గీతాలను ఆలపించారు. నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి కెనడా దేశస్తులు, స్థానిక భారతీయులు కలిపి మొత్తం 27 వేల మంది హాజరయ్యారు.

# అమెరికాలో ఘనంగా ప్రారంభమైన తానా సాంస్కృతిక పోటీలు.. ప్రతిభ ఉంటే ఛాంపియన్ మీరే!

అమెరికాలో తానా సాంస్కృతిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్తర అమెరికాలో తెలుగు అసోసియే షన్ (తానా) ఆధ్వర్యంలో ఏటా తెలుగువారి కోసం, తెలుగువారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సంస్థ ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు , సంక్షేమ కార్యక్రమాలు ,నిర్వహిస్తోంది. లుగువారి ఐక్యతను చాటేలా వివిధ కార్య క్రమాలు నిర్వహిస్తోంది. పండుగలు, వేడుకలే కాకుండా, తెలుగువారి సహాయార్థం శిక్షణ కార్యక్రమాలు నిర్వహి స్తోంది. జాగా కళాకారుల ప్రతిభ వెలికితీసేందుకు ఆగస్టు 3వ తేదీన అమెరికా ఇల్లినాయస్‌లోని 'నేవర్ విల్లే'లో గల 'ఎన్ఐయూ' ఆడిటోరియంలో ఘనంగా 'తానా కల్చరల్ కాంపిటీషన్ 2024'







నిర్వహించారు. తానా సారథ్యంలో తానా కల్చరల్ సర్వీస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉమా కటికి(ఆరమండ్ల) పర్యవేక్షణలో మొట్ట మొదటిసారిగా ప్రారంభించిన ఈ కల్చరల్ కాంపిటీషన్ ప్రారంభ కార్యక్రమానికి సుమారు 400 మందికి పైగా హాజరు కావడంతో ఆరంభం అదిరిపోయింది. చీఫ్ గెస్ట్ గా బోలింగ్‌బ్రోక్ మేయర్ మేరి అలెగ్జాండర్ బాస్టా (Bolingbrook Mayor Mary Alexander Basta% ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో పాల్గొన్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రణతి త్రిపుర యాంకర్‌గా వ్యవహరించారు. తన వాక్‌చాతుర్యంతో ఆద్యంతం అందరినీ అలరించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆడిటోరియం నిండిపోవడంతో చాలా మంది నిలబడి పోటీలను వీక్షించారు.



# బాలయ్య అన్‌స్టాపబుల్ మరోసారి...


నందమూరి బాలకృష్ణ మరోసారి తన అభిమానులని అన్‌స్టాపబుల్ టాక్‌షో ద్వారా ఎంటర్‌టైన్ చెయ్యడానికి రెడీ అవుతున్నారు. 'అన్‌స్టాపబుల్' టాక్‌షో తెలుగు ప్రేక్షకులను విశేషంగా అలరించింది. ఇప్పటికే విడుదలైన రెండు సీజన్లు భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఆహా ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉన్న ఈ షో కొత్త సీజన్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈసారి అంతకుమించి అనేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా చిరంజీవి కూడా స్పెషల్ గెస్ట్ గా రాబోతున్నట్లు తెలుస్తోంది. నాగార్జున కూడా రానున్నట్లు ఊహాగానాలు వస్తున్నాయి. నెవ్వర్ బిఫోర్ అనేలా ప్లాన్ చేస్తున్నట్లు టాక్ అయితే వస్తోంది. తాజా సమాచారం ప్రకారం, మూడవ సీజన్‌కి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి, సెప్టెంబర్ మధ్యలో షూటింగ్ ప్రారంభమవుతుందట. దసరా పండగ సీజన్‌లో మొదటి ఎపిసోడ్ ప్రసారం కానుందని, ఈ సీజన్ డిసెంబర్ వరకు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉంటే, బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న ఎన్‌బికె 109 షూటింగ్ కూడా పూర్తి చేయనున్నారు. అటుపైన, బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ'కి సీక్వెల్‌గా తెరకెక్కబోయే సినిమా షూటింగ్‌కి కూడా సిద్ధమవుతున్నారు. ఈ సినిమా దసరా తర్వాత ప్రారంభం కానుంది. 14 రీల్స్ ప్లస్ సంస్థ ఈ భారీ చిత్రాన్ని నిర్మించనుంది. అంతేకాకుండా, బాలయ్య తన కుమారుడు మోక్షజ్ఞ తొలి చిత్రంలో కూడా ఒక పవర్ఫుల్ పాత్రలో కనిపించనున్నారని ఊహాగానాలు వస్తున్నాయి. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించబోయే ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 6న గ్రాండ్‌గా ప్రారంభించి, రెగ్యులర్ షూట్‌ను వెంటనే ప్రారంభించనున్నట్లు సమాచారం.

# ప్రభాస్ రాజాసాబ్ ఎలా ఉంటుంది?

డార్లింగ్ ప్రభాస్ ఇప్పుడు టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు హాట్ టాపిక్ గా మారిపోయాడు. కల్కి 2898ఏడీ మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్న యంగ్ రెబల్ స్టార్ నెక్స్ట్ వరుసగా ఐదు సినిమాలు లైనప్ లో పెట్టాడు. ఇవన్నీ కూడా భారీ బడ్జెట్ తో బియాండ్ ది బౌండరీ అనేలాంటి కథలతోనే తెరకెక్కనున్న మూవీస్ కావడం విశేషం. దర్శకులు కూడా ప్రభాస్ లాంటి స్టార్స్ కారణంగా అవుట్ ఆఫ్ ది బాక్స్ లో కథలు చెప్పాలని అనుకుంటున్నారు. అలాగే అంతకుమించి క్రియేటివ్ ఇమాజినేషన్‌తో కథలను డిజైన్ చేస్తున్నారు. దీంతో కొత్తదనం ఉన్న సన్నివేశాలని ప్రేక్షకులు చూడగలుగుతున్నారు. ఇదిలా ఉంటే డార్లింగ్ ప్రభాస్ నుంచి నెక్స్ట్ ది రాజాసాబ్ మూవీ థియేటర్స్ లోకి రానుంది. 2025 ఏప్రిల్ 10న ఈ మూవీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారు. తాజాగా మూవీ గ్లింప్స్ ని రిలీజ్ చేయగా దానికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ ని రొమాంటిక్ హీరో లుక్‌లో ప్రేక్షకులు చూస్తున్నారు. రాజాసాబ్ సినిమా డార్లింగ్ ప్రభాస్ కెరియర్ లో బెస్ట్ మూవీస్ లలో ఒకటిగా ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రొమాంటిక్ హర్రర్ కామెడీ కథాంశంతో ఈ చిత్రాన్ని మారుతి తెరకెక్కిస్తున్నారు. మాళవిక మోహనన్ ది రాజాసాబ్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. ప్రభాస్, మాళవిక మోహనన్ మధ్య మంచి రొమాంటిక్ సీక్వెన్స్ లు ఈ చిత్రంలో ఉంటాయని తెలుస్తోంది.

ఈ బ్యూటీ మాత్రమే కాకుండా నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కూడా ఈ చిత్రంలో కీలక పాత్రలలో కనిపించబోతున్నారు. సంజయ్ దత్ ప్రభాస్ తాత క్యారెక్టర్ లో నటిస్తున్నట్లు తెలుస్తోంది. డార్లింగ్ ప్రభాస్ కెరియర్ లో ఫస్ట్ టైం హర్రర్ కామెడీ జోనర్ లో ది రాజాసాబ్ మూవీ చేస్తున్నారు.

మిస్టర్ పెర్ఫెక్ట్ చిత్రంలో ప్రభాస్ కాస్త రొమాంటిక్ లుక్ లో కనిపించాడు. అలాగే సినిమాలో మంచి ఫన్ కూడా క్రియేట్ చేశాడు. బుజ్జిగాడు, ఏక్ నిరంజన్, డార్లింగ్, మిస్టర్ పెర్ఫెక్ట్ సినిమాలలో ప్రభాస్ మంచి కామెడీ జెనరేట్ చేశారు. తరువాత అతను ఎక్కువ సీరియస్ కథలు చేస్తూ వచ్చాడు. అయితే పాన్ ఇండియా స్టార్ గా ఉన్న ప్రభాస్ ఇప్పుడు ది రాజాసాబ్ సినిమాతో కామెడీ ప్రయత్నం చేస్తున్నాడు. ఈ సినిమా రిలీజ్‌కి మరో ఇంటరెస్టింగ్ సెంటిమెంట్ కూడా కనెక్ట్ అయ్యింది. ప్రభాస్ కెరియర్ లో అత్యధిక సినిమాలు ఏప్రిల్ నెలలోనే రిలీజ్ అయ్యాయి. పౌర్ణమి, మున్నా, బిల్లా, డార్లింగ్, మిస్టర్ పెర్ఫెక్ట్, బాహుబలి 2.. సినిమాలు ఏప్రిల్ నెలలోనే రిలీజ్ కావడం విశేషం. మున్నా, పౌర్ణమి మాత్రమే కమర్షియల్ గా ఫ్లాప్ అయ్యాయి. మిగిలిన సినిమాలు అన్ని సూపర్ హిట్ గా నిలిచాయి. ది రాజాసాబ్ కూడా ఏప్రిల్ నెలలోనే రిలీజ్ కాబోతోంది. ప్రభాస్ సక్సెస్ సెంటిమెంట్ వర్క్ అవుట్ అయితే ది రాజాసాబ్ సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ కావడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది. పౌర్ణమి, మున్నా కమర్షియల్ ఫెయిల్యూర్ అయిన ఆయన కెరియర్ లో మంచి చిత్రాలలో అవి కూడా ఉంటాయి. ఏ విధంగా చూసుకున్న ఈ సెంటిమెంట్ కరెక్ట్ గా ది రాజాసాబ్ కి మూవీకి కలిసొస్తే ప్రభాస్ ఖాతాలో హ్యాట్రిక్ హిట్ చేరడం ఖాయం అని సినీ విశ్లేషకులు అంటున్నారు.











# పుష్ప 2 అనుకున్న సమయంలోనే...

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప 2 పై అంచనాలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి. మైత్రి మూవీ మేకర్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పుష్ప 2 సినిమాను డిసెంబర్ లో విడుదల చేయబోతున్నారు. గతంలో వచ్చిన పుష్ప భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఉత్తర భారతంలో దాదాపు వంద కోట్ల వసూళు నమోదు చేయడం వల్ల పుష్ప 2 కూడా అదే స్థాయిలో లేదా అంతకు మించి ఉంటుందని నమ్మకంగా ఎదురు చూస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ముందుగా అనుకున్న ప్రకారం పుష్ప 2 ను ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలి. కానీ షూటింగ్ ఆలస్యం కావడంతో పాటు, ఇతర కారణాల వల్ల సినిమాను ఈ ఏడాది చివరికి అంటే డిసెంబర్ నెలలో క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. ఈ డేట్ మాత్రం మారదని ఎలాగైనా ఆ సమయంలోగా పుష్ప 2 కు సంబంధించిన అన్నీ పనులను పూర్తి చేసేందుకు చిత్రం యూనిట్ కష్టపడుతోంది. మరోవైపు పుష్ప 2 విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్నా కూడా గత కొన్ని నెలలుగా పాటల కారణంగా సోషల్ మీడియాలోమాత్రం పుష్ప 2 సందడి మాత్రం తగ్గడం లేదు పుష్ప 2 నుంచి కపుల్ సాంగ్ అంటూ 'సూసేకి' పాట వచ్చి 70 రోజులు అయ్యింది. ఆ పాట వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు తెలుగు తో పాటు అన్ని భాషల్లో కూడా ట్రెండ్ అవుతూనే ఉంది. తాజాగా యూట్యూబ్ లో ఈ పాట అరుదైన రికార్డ్ ను సొంతం చేసుకుంది. అన్ని భాషల్లో కలిపి తాజాగా 200 మిలియన్ వ్యూస్ ను ఈ పాట దక్కించుకుంది. అంతే కాకుండా రికార్డ్ స్థాయిలో 2.12 మిలియన్ ల లైక్స్ మరియు 3.7 మిలియన్ల రీల్స్ అండ్ షార్ట్స్ షేర్ అయ్యాయి. ఈ స్థాయిలో ఒక పాట సినిమా విడుదలకు ముందు హిట్ అవ్వడం ఇదే ప్రథమం అంటూ బన్నీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్న తో ప్రముఖ కొరియోగ్రఫర్ గణేష్ ఆచార్య చేయించిన సింపుల్ స్టెప్స్ ఎంతో పాపులర్ అయ్యాయి. సినిమాలో వాడే కాస్ట్యూమ్స్ కాకుండా డిఫరెంట్ గా ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను లిరికల్ సాంగ్ కి జోడించడం వల్ల కూడా అత్యధిక వ్యూస్ దక్కాయి. అల్లు అర్జున్ మరియు రష్మిక మందన్న వేసిన స్టెప్స్ ప్రతి ఒక్కరిని ఆకర్షించాయి. వీడియో లో సుకుమార్ ఇంకా ఇతర యూనిట్ సభ్యులు కూడా స్టెప్స్ వేయడం కూడా అందరి దృష్టిని ఆకర్షించాయి అనడంలో సందేహం లేదు. పుష్ప 2 కోసం బన్నీ సుదీర్ఘ కాలంగా హెయిర్ స్టైల్ మరియు గడ్డంతో కనిపిస్తున్నాడు. రష్మిక ఈ సినిమాలో ఎలా కనిపించబోతుంది అనే ఆసక్తి అందరిలో ఉంది. ఇక అనసూయ పాత్ర కూడా ఈ సినిమాకు అత్యంత కీలకంగా చెబుతున్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో ఫాహద్ ఫాసిల్ పాత్ర ప్రముఖంగా ఉంటుందని అంటున్నారు. మొత్తానికి పుష్ప 2 గురించి ఎన్నో అంచనాలు ఉన్నాయి.

# దేవర' మూవీ నుండి 'చుట్టమల్లే చుట్టేస్తావే' పాట విడుదల

జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం దేవర. ఈ సినిమాను కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ హిట్ తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్‌లో యువసుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఈ మూవీ ద్వారా బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. దివంగత శ్రీదేవి కూతురిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన జాన్వీ.. అతి తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక అభిమానులను సొంతం చేసుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను అలరిస్తోంది. ఎప్పటికప్పుడు హాట్ లుక్స్ షేర్ చేస్తూ కుర్రాళ్లకు పిచ్చెక్కిస్తుంది. చీర కట్టిన, స్కార్ట్ వేసిన ఎందులో అయిన సరే జాన్వీ అందమే వేరు అన్నట్టుగా ఉంటుంది. దేవర సినిమాలో తన రోల్ కి మొదటి భాగం కంటే రెండో భాగంలోనే ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుంది అని కూడా జాన్వీ చెప్పుకొచ్చింది. అదే సమయంలో డైరెక్టర్ జాన్వీ కపూర్ అందాలను మాత్రం ఎలా వాడాలో అలా ఈ సినిమాకి వాడేసినట్టుగా తాజా సాంగ్ చూస్తే అర్థం అవుతుంది. ఎన్టీఆర్ పక్కన తన అంద చందాలతో జాన్వీ కపూర్ మాత్రం ఈ సాంగ్ లో అదరగొట్టింది అని నెటిజన్స్ అంటున్నారు. అనిరుద్ ఇచ్చిన ట్యూన్ కి పెద్దగా మార్కులు రాలేదు కానీ జాన్వీ కపూర్ అందాన్ని తన హాట్ షో ని మాత్రం పొగడకుండా నెటిజన్స్ ఉండలేకపోతున్నారు. ఏ అందాన్ని ఎక్కడ వరకు చూపించాలో అన్నట్టుగా డ్రెస్సింగ్, తన స్కిన్ షో ఆ విజువల్స్ తో మరింత హైలైట్ అయ్యింది. దీనితో తన మొదటి సినిమాకే జాన్వీ కపూర్ ఈ రేంజ్ ట్రీట్ ఇస్తుంది అని చాలా మంది ఊహించి ఉండకపోవచ్చు.

. 'చుట్టమల్లే చుట్టేస్తావే' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ సాంగ్‌కు రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా.. శిల్పారావు ఆలపించారు. కాగా.. ఇప్పటికే దేవర నుంచి ఫియర్ సాంగ్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు. ఇప్పటికే దేవర సినిమాను సెప్టెంబర్ 27వ తేదీన రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. యంగ్‌టైగర్ ఎన్‌టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న 'దేవర' నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ఫియర్ సాంగ్‌తో మూవీపై భారీగా అంచనాలు పెంచేశాయి. దీంతో యావత్ తెలుగు ప్రేక్షకులు వేయి కళ్లతో 'దేవర' కోసం ఎదురు చూస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే సినిమా కలర్, థీం పై ఒక ఐడియా వచ్చేస్తుంది. ఎన్టీఆర్ 'దేవర' నుంచి ఇప్పటివరకూ బయటికి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ అంతా డార్క్, రస్టిక్ బ్యాక్ డ్రాప్ లో కనిపించాయి. ప్రతి కంటెంట్ లో ఎరుపెక్కిన సముద్రాన్నే చూపించారు. అయితే దీనికి పూర్తిగా భిన్నమైన ఓ పాటని ఇప్పుడు బయటికి వదిలారు.



# NSL INFRA నుంచి కొత్త ప్రాజెక్టులు



**రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త కొత్త ప్రాజెక్టులతో, కొత్త డిజైన్లతో నాణ్యతతో ప్రాజెక్టులను నిర్మించి కస్టమర్లను ఆకట్టుకునే సంస్థల్లో ఒకటిగా ఎన్ఎస్ఎల్ ఇన్‌ఫ్రా పేరుగాంచింది. కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లతో ల్యాండ్ మార్క్‌ను పెంపొందించడంలోనూ, కస్టమర్లకు ఎప్పటికప్పుడు అవసరమైన విధంగా వారికి అనుకూలంగా ప్రాజెక్టులను నిర్మించడంలోనూ ఎన్ఎస్-ఎల్ ఇన్‌ఫ్రా చూపిస్తున్న చొరవ, పనితీరు అందరి ప్రశంసలను అందుకుంటోంది. నూజివీడు సీడ్స్ లిమిటెడ్ గ్రూప్‌లో ఒక భాగమైన ఎన్ఎస్ఎల్ ఇన్‌ఫ్రా సమర్థవంతమైన నాయకత్వంతో, డైనమిక్ సిబ్బంది పనితీరుతో ఎన్నో ప్రాజెక్టులను నిర్మిస్తోంది. కమర్షియల్‌గా, రెసిడెన్షియల్‌గా ఎన్ఎస్ఎల్ ఇన్‌ఫ్రా నిర్మించిన ప్రాజెక్టులు ఎంతోమందిని ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సంస్థ నుంచి వస్తున్న రెసిడెన్షియల్ ప్రాజెక్టుల్లో ఈస్ట్ లక్సోరియా, నక్షత్ర ఉన్నాయి.**

## ఈస్ట్ లక్సోరియా

హైదరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉప్పల్ దగ్గర ఈస్ట్ లక్సోరియా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈస్ట్ లక్సోరియా అనేది క్లౌడ్స్‌లో ఒక క్రెసెండో, ఇది తూర్పున 'లివ్ ఇట్ అప్' ఇష్టపడే కొద్దిమందికి ప్రత్యేకించి లగ్జరీని ఇష్టపడే వారికోసం ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఈస్టర్న్ వెక్టర్‌లోని రెండు ఎత్తైన జంట టవర్లు-80,000 స్క్వేర్ ఫీట్ రాయల్ సౌకర్యాలతో 44 హైరైజ్ అపార్టుమెంట్‌లతో ఈ ప్రాజెక్టు నిర్మితమవుతోంది. హైదరాబాద్ రియాల్టీలో ట్రెండ్‌సెట్టర్‌గా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. రెండు స్విమ్మింగ్ పూల్‌లు, ల్యాండ్‌స్కేప్డ్ డెక్‌లు, విలాసవంతమైన పచ్చని ప్రదేశాలు మరియు ప్రపంచ స్థాయి ఇండోర్ మరియు అవుట్‌డోర్ స్పోర్ట్స్ సౌకర్యాలతో కూడిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ క్లబ్‌హౌస్‌లు చెప్పలేనంత విలాసవంతమైన జీవనశైలిని ఈ ప్రాజెక్టులో చూడవచ్చు.



**హైలైట్స్ :** 7 ఎకరాలలో 4 మెజెస్టిక్ ఎత్తైన టవర్లతో నిర్మాణం 44 అంతస్తులు – ఒక్కో ఫ్లోర్‌కు 6 అపార్ట్‌మెంట్లు

అత్యాధునిక సౌకర్యాలతో కూడిన 2 క్లబ్‌హౌస్‌లు

పనిమనిషి గదితో పాటు విశాలమైన 3, 4 బెడ్ రూమ్‌లు

ఉప్పల్ ఆర్‌జిఐ క్రికెట్ స్టేడియం ప్రక్కన ఈ ప్రాజెక్టు నిర్మాణం

ఈ ప్రాజెక్టులో ఎన్నో సౌకర్యాలు కల్పించారు.

**యాంఫి థియేటర్, జిమ్, యోగ డెక్, బ్యాడ్మింటన్ కోర్ట్, ఇండోర్ గేమ్స్, స్క్వాష్ కోర్ట్, మల్టీపర్పస్ రూమ్, సెలూన్, స్పా, గెస్ట్ రూమ్స్, కెఫ్టేరియా, లైబ్రరీ, మినీ ఫ్లెక్స్, టెంపరేచర్ కంట్రోల్డ్ స్విమ్మింగ్ పూల్, టెన్నిస్ కోర్ట్, బాస్కెట్‌బాల్ కోర్ట్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, సీనియర్ సిటిజన్స్ ఏరియా, హ్యాంగౌట్స్ జోన్స్, డైనింగ్ టెర్రస్, బాంక్వెట్ హాల్, జెన్ గార్డెన్, స్కేటింగ్ రింగ్, టాడ్లర్ ప్లే ఏరియా, పెట్ పార్క్, క్లైంబింగ్ వాల్, రాక్ గార్డెన్, మినీ సాకర్ కోర్ట్, క్రికెట్ పిచ్ ఇలా ఎన్నో సౌకర్యాలను, వసతులను ఇందులో సమకూర్చారు.**

ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని వివరాలకు ఈ వెబ్ సైట్ లింక్‌ను చూడండి.

## నక్షత్ర

నక్షత్ర ప్రాజెక్టును హైదరాబాద్‌లో ప్రధాన ప్రదేశంలో మంచి డిమాండ్ ఉన్న కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ వద్ద నిర్మిస్తున్నారు. దాదాపు 875 ఎకరాల్లో చుట్టూ గ్రీనరీతో కనువిందు చేసే దృశ్యాలతో, నగరానికి ప్రధాన ప్రదేశంలో రూపొందుతున్న ప్రాజెక్టు నక్షత్ర. అల్ట్రా-ప్రీమియం టవర్ రెసిడెన్సీ ఇది. చుట్టూ మౌలిక సదుపాయాలు ఉండటంతోపాటు, 40 అంతస్థుల హైరైజ్ నిర్మాణం ఇది. ఎత్తయిన ఈ భవనాల నుంచి నగరాన్ని చుట్టూ చూడవచ్చు. నక్షత్రాలకు దగ్గరగా ఉన్న ఫీలింగ్‌ను ఈ హైరైజ్ నిర్మాణం కలుగజేస్తుంది.

ఐకానిక్ మోనో టవర్

గ్రౌండ్ ప్లస్ 40 అంతస్తులు

301 లిమిటెడ్ ఎడిషన్ హోమ్స్

35,000 చ. అడుగుల క్లబ్‌హౌస్ సౌకర్యాలు

10,000 చ. అడుగుల అవుట్‌డోర్ సౌకర్యాలు

పనిమనిషి గదితో పాటు 3, 4 బెడ్ రూమ్‌ల నిర్మాణాలు

**క్లబ్ హౌజ్‌లో ఉన్న సౌకర్యాలు :** బాంక్వెట్ హాల్, ఫంక్షన్ ఏరియా, యోగ, మెడిటేషన్, ఫిట్‌నెస్ రూమ్, జిమ్, బ్యాడ్మింటన్ కోర్ట్, ఇండోర్ గేమ్స్ రూమ్, ప్రైవేట్ హోమ్ థియేటర్, కిట్టి పార్టీ రూమ్, జంటిల్మన్స్ రూమ్, గెస్ట్ రూమ్స్.

**ఔట్‌డోర్‌లో ఉన్న సౌకర్యాలు :** అర్బన్ జంగిల్, మల్టిపర్పస్ ఓపెన్ లాన్, మిని గోల్ఫ్ కోర్స్, గ్రాఫిటీ కాలమ్స్, రాక్ క్లైంబింగ్, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్, ఫ్రాంగిపని కోర్ట్, నేచర్ పెవిలియన్స్, రచ్చబండ, రెఫెక్సాలజీ పార్క్, యాంఫి థియేటర్, ల్యాండ్ స్కేప్ విత్ ఫౌంటెన్స్, స్కేటింగ్ జోన్, హెర్బల్ గార్డెన్, కో వర్కింగ్ స్పేసెస్, కాఫీ లాంజ్ ఏరియా, హడుల్ రూమ్, పెట్ పార్క్, ప్లే ఏరియా, మల్టీ స్టేషన్, మల్టీస్పోర్ట్స్ కోర్ట్, ఔట్ డోర్ జిమ్ ఫర్ సీనియర్ సిటిజెన్స్, బట్టర్‌ఫ్లై గార్డెన్, ఈవెంట్స్ స్టేజ్ వంటి ఎన్నో సౌకర్యాలు ఈ ప్రాజెక్టులో కనిపిస్తాయి.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని వివరాలకు వెబ్ సైట్ చూడండి.


Contact Us: **NSL INFRA**
4th Floor, Plot No. 1-4, Road No: 12,
Banjara Hills, Hyderabad - 500 034,
Telangana, INDIA. www.nslinfratech.com


# WHY GACHIBOWLI?

ASBL LOFT

STARTING AT
₹1.86 Cr


## Hyd property market sees 11% increase in demand as per 2023 data




## Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

## Property rates in Gachibowli show a significant rise recently, good for resale and rental opportunities






080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761


'CHERRY-ON-THE-TOP'
AMENITIES
EVERYTHING AT YOUR DOORSTEP FOR MAXIMUM CONVENIENCE
ASBL
LOFT
Co-Working Spaces
For an effortless WFH experience so that you never lack productivity again
Guest Experience
Grand arrival in the luxurious lobby, spacious banquet hall and exceptional guest rooms
Practical Amenities
To make daily chores easier, we have a supermarket, salon, ATM, locker facilities and many more such amenities
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761